# ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 106

# దేవుని యొక్క అభిషేకము

## (The Anointing of God)

"చిన్నపిల్లలారా, ఇది కడవరి ఘడియ, క్రీస్తు విరోధివచ్చునని వింటిరిగదా ఇప్పుడును అనేకులైన క్రీస్తువిరోధులు బయలుదేరియున్నారు, ఇది కడవరి గడియ అని దీనిచేత తెలసికొనుచున్నాము. వారు మనలో నుండి బయలు వెళ్ళిరి గాని వారు మన సంబంధులు కారు; వారు మన సంబంధులైతే మనతో కూడా నిలిచి యుందురు. అయితే వారందరు మన సంబంధులు కారని ప్రత్యక్షపర్చబడునట్లు వారు బయలువెళ్ళిరి. అయితే మీరు పరిశుద్ధునివలన అభిషేకము పొందినవారు గనుక సమస్తమును ఎరుగుదురు. మీరు సత్యమెరుగనివారైనందున నేను వ్రాయలేదు గాని, మీరు దానిని ఎరిగియున్నందునను, ఏ అబద్ధమును సత్యసంబంధమైనది కాదని ఎరిగియున్నందునను మీకు వ్రాయుచున్నాను. అయితే మీరు ఆయన వలన పొందిన అభిషేకము మీలో నిలుచుచున్నది గనుక ఎవడును మీకు బోధింపనక్కర లేదు; ఆయన ఇచ్చిన అభిషేకము సత్యమేగాని అబద్ధముకాదుబీ అది అన్నిటినిగూర్చి మీకు బోధించుచున్నప్రకారముగాను, ఆయన మీకు బోధించిన ప్రకారము గాను, ఆయనలో మీరు నిలుచుచున్నారు". (1యోహాను 2:18-21,27).

సరియైన అభిషేకము ఏమైయుంటుంది? అది వాక్యప్రకారముగా యుంటుంది: ప్రేమ, సమాధానము, సంతోషము; అది అభిషేకమైయున్నది. దేవుడు ఆ తెరను పైకిలేపి, మరియు నీ చుట్టూయున్న లోకమును మూసివేయువరకు, నిన్ను లోనికి తీసుకొనువరకు నీవు పైకిలేచి ఆవిధముగా నడువుము (గలతీ 5:22). (1)

ఆత్మ యొక్క ఫలము ఏమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, మంచితనము, సహనము, దయాళుత్వము. అక్కడ వాటిలో ఒక్కటి కూడా దృశ్యమైన ఋజువును కలిగియుండలేదు, ఒక్క శరీరానుసారమైనది లేదు; అది అంతయూ సహజాతీత మైన పరిమాణములోయున్నది. అది సత్యము. అదే నీలో యున్న బలమైన శక్తియైయున్నది. యేసుక్రీస్తు యొక్క జీవము నీ మీదికి

(ఆరాధికుని మీదికి) తిరిగివచ్చుచున్నది. నీవు నీయొక్క చేతులను పైకెత్తి, ఆయన తలపైయుంచి, నీవు తప్పుయై యున్నావని ఒప్పుకొని యున్నప్పుడు. (2)

ఇప్పుడు, యేసు వచ్చినప్పుడు, ఆయన సేవ యొక్క ఆరంభములో మనము కనుగొంటాము, ఆత్మసంబంధముగా మాట్లాడుచున్నాము, ఆయన దావీదు యొక్క సంతానమును తీసుకొన్నప్పుడు, యోహాను బాప్తిస్మము ఇచ్చిన తరువాత, పరిశుద్ధాత్మ 'ఆయన మీదికి వచ్చియున్నాడు, మరియు ఆయన అభిషేకించబడిన మెస్సీయాగా మారి యున్నాడు.. ఇప్పుడు, గుర్తుంచుకోండి. ఆయన జన్మించినపుడు, ఆయన దేవునియొక్క కుమారుడైయున్నాడు. ఆయన దేవుని యొక్క కన్యకకు జన్మించిన కుమారుడు. కానీ ఆయన " మెస్సీయాగా మారినపుడు, అది ఆయన మీదికి పరిశుద్ధాత్ముడు వచ్చినపుడు, "ఏలయనగా", "మెస్సీయా", అనగా భావము, "అభిషేకించబడినవాడు". చూడండి? మరియు 'పరిశుద్ధాత్ముడు ఆయన మీదికి వచ్చినపుడు, ఆయన అభిషేకించబడిన మెస్సీయాయై యున్నాడు (మత్తయి 3:13-17; లూకా 3:21-23), (3)

సంఘము ఆయనను ద్వేషించియున్నది. ఎందుకు? ఆయనే వారియొక్క దేవుడై యున్నాడు. వారు ఆయనను ద్వేషించి మరియు ఆయన వారియొక్క మెస్సీయాగా ఎ యుండుటకు నిరాకరించియున్నారు. లేదు, అయ్యా, అలాటి మెస్సీయా వారికి అవసరము "లేదు, మరియు ఈ దినమున సంఘము దానినే చేయుచున్నది, అది వాక్యమును నిరాకరింఎ చుచున్నది. అది వారికి అవసరములేదు; అది వారికి సిద్ధాంతములుగా బోధించబడినవాటికి ఎ వ్యతిరేఖముగా యున్నది. మరియు వాక్యమే మెస్సీయాయై యున్నాడు, నీవు దానిని నమ్ముతావా? సరే, దేవునియొక్క ప్రతిబింబము అప్పుడు ఏమైయున్నది? ఒక మెస్సీయా ఎ యొక్క ప్రతిబింబము, అదే మన మధ్యయున్న పరిశుద్ధాత్మయైయున్నాడు. ఆయన తన్ను తాను ప్రతిబింబించుకొను చున్నాడు. ఆయన దేనిగుండా ఒక గొర్రెపిల్లను చూచుట కనుగొంటాడో, మానవ సిద్ధాంతాలతో మరియు అలాటి కార్యములతో పొగపట్టనివారికి, తన్నుతాను ప్రతిభింభించుకొనుటకు ప్రయత్నించుచున్నాడు, తె॥త॥ దారుడు. (4)

కాబట్టి అందుచేత, ఇతర ప్రజలు ఏమిచెపుతారో దానిపై మనము మన

నమ్మకమును ఉంచలేము. అక్కడ నీవు నీయొక్క నమ్మకమును యుంచగలిగే ఒకే ఒకటున్నది. అది వాక్యమైయున్నది. మరియు వాక్యము దేవుడై యున్నాడు. మరియు వాక్యము చేత అభిషేకించబడినది మెస్సీయాను చేస్తుంది, ఈ ఘడియకు అభిషేకించబడిన వాక్యము. ఎంత రమ్యముగాయున్నది. వారు దానిని, వాక్యమును, తప్పిపోయారు, వాక్యము ఎల్లప్పుడు 'సత్యమైయున్నది, కాని దానియొక్క అనువాదము తప్పాయై యున్నది (మనుషుల యొక్క అనువాదము, తే॥త॥ దారుడు).

ఈ దినమున ప్రపంచములో యున్న ప్రపంచసంఘములను ఐక్యపరచు సమాఖ్యను గూర్చి నేను ఆశ్చర్యపోతాను, ఈ ప్రపంచ సంఘముల సమాఖ్య ఏకముగా ప్రోగై, మనలను ఒక్కటిగా చేయాలని చేయుచున్నారు... (ప్రకటన 13:11-15). దానిని వారు గ్రహిస్తారా అని నేను ఆశ్చర్యపోతాను.... వారు దానినే సరిగ్గా చేయుదురని లేఖనము చెప్పియున్నది. అయితే మనమందరమును చేతులు కలిపి ఒక్కటిగా యుండుట ఒక అద్భుతమైనకార్యముగా యుంటుందని వారు తలంచు చున్నారు. "మనమందరము ఒక్కటిగాయుంచాలని యేసు ప్రార్థించాడు". అనుచున్నారు. అది నిజమే. అయితే అది ఆవిధముగా ఒక్కటిగా యుంచుట కాదు.. ఆయన అన్నాడు, "నేను నా తండ్రి ఒక్కటిగా యున్నట్లు, ఒక్కటిగా యుందండి", అవును, ఆవిధమైన ఒక్కటిగా యుండండి (యోహాను 17:21). ఇప్పుడు అది ఎలా యుంటుంది? వాక్యము మరియు మనము, అభిషేకించబడిన వాక్యముగా యుండండి. అదే దేవునియొక్క ఏకత్వము (వాక్యముతో ఒక్కటిగా యుండుట, తె॥త॥దారుడు) చూడండి, దేవునియొక్క ఏకత్వము, నీలో అభిషేకించ బడిన వాక్యమైయున్నది. చూడండి? మరియు అప్పుడు నీవు ఒక కుమారుడవుగా మారతావు, యుగము యొక్క ఒక మెస్సయ్య.

ఇప్పుడు, గమనించండి, మోషే అభిషేకించబడిన వాక్యమైయున్నాడు. ఆయన మెస్సీయాయై యున్నాడని నేను చెప్పినపుడు, మీరు గ్రహిస్తారని నా ఆశ. అతడు ఆ దినము. కొరకు వాగ్దానము చేయబడిన వాక్యమై, మోషేయై యున్నాడు. మీరు దానిని నమ్ముతారా? నిశ్చయముగా. "మెస్సీయా", అనుమాటకు భావము "అభిషేకించబడినవాడు" చూడండి, ఇప్పుడు, నోవహు ఆయన యొక్క దినమునకు

అభిషేకించబడినవాడై యున్నాడు. ఆయన యొక్క ప్రజలు బానిసలుగా మరియు పరవాసులుగా 400 సంవత్సరములు దాస్యములో యుంటారని దేవుడు అబ్రహాముతో మాట్లాడియున్నాడు (అ?కా? 7:6), మరియు వారు బలమైన హస్తము ద్వారా బయటకు తేబడతారని, ఆయన ఏమిచూపబోవుచున్నాడో దానిని చెప్పాడు: మరియు ఆయన యొక్క సూచకక్రియలు మరియు మహత్కార్యములు, మరియు ముందుకు వచ్చుచున్న తరములతో ఆయన ఏమిచేయబోవుచున్నాడో... మరియు మోషే ఆ దినముయొక్క అభిషేకరించబడిన వాక్యముగా అతడు నిలబడియుండెను. ఆ కారణము చేతనే అతడు తన హస్తమును తన యొక్క రొమ్ములో యుంచెను. ఎందుకు? అతడు దేవుని యొక్క సన్నిధిలో నిలబడియుండెను (ఆమెన్), ఆ గొప్ప షకీనా మహిమ ఆయన చుట్టూ యుండెను. అతడు వేసిన ప్రతి అడుగు దేవునికి ప్రాతినిధ్యమువహించెను (నిర్గమ 3:1-4). ఇప్పుడు తప్పక సంఘము అక్కడే నిలబడవలసియున్నది. అది నిజము. దానికి బదులుగా మనము ఏదో సంఘశాఖ యొక్క ఏదో బ్రద్దలైపోయిన కంట్రోలుకాని . ఎ ఉద్రేకములో పడియున్నాము.

కానీ మోషే, ఆకర్షించబడియున్నాడు, మరియు అతడు ఒక ప్రక్కకు వచ్చియున్నాడు. మరియు అక్కడ పొదలో అగ్నిస్తంభము వ్రేలాడుచున్నది. మరియు ఇక్కడ మోషే అభిషేకించ బడియున్నాడు. సందేహములేదు, అతడు ఏమి చేయు చున్నాడో కనీసము మనిషికి తెలియదు. అతడు అక్కడ గొర్రెలకాపరి యొక్క దుడ్డుకర్రతో నిలబడియున్నప్పుడు, ఆ గురుతులు అతనికి ఇవ్వబడియున్నవి, మరియు అది అరణ్యములో యున్న దుడ్డుకర్ర అని అతడు ఎరిగియుండెను. (సంఖ్యా 21:4-9), అది సర్పముగా మారెను. తరువాత ఒక బలి అర్పణగామారెను; అరణ్యములో సర్పముగా మారెను. అతడు చేసినవన్నియూ... అవి ప్రజలతో మాట్లాడుచున్న స్వరములు మరియు సూచనలైయున్నవి. చూడండి, అవి అతనితో ఒకవిధముగా ముడివేయ బడియున్నవి. మరియు మోషేకు తనకైతానుగా ఏమియు దానిని గూర్చి తెలియదు, కానీ ఆ దినమునకు అతడు అభిషేకించబడిన వాక్యమైయున్నాడు. అతడు అభిషేకించబడిన వర్తమాని కుడు, కాబట్టి అతడు ఆ ఘడియకు వర్తమానికుడై యున్నట్లైతే, అతడు ఆ ఘడియ యొక్క మెస్సీయై యున్నాడు. అతడు అభిషేకించ బడినవాడు.

ఇప్పుడు, అతడు, జాషువా మరియు కాలేబులు ఆ గుంపులో విశ్వాసులై యున్నారు. మరియు ఇతరులకు సత్యమును చెప్పుటకు ప్రయత్నించారు. కాని చూడండి, సాతాను (దాతాను మరియు కోరహు) ఇతరులు అరణ్యములో నశించుటకు కారణమైయున్నారు.. ఇప్పుడు, ఇప్పుడు ఇబ్బంది ఏమైయున్నది? (యూదా 11; సంఖ్యా 16:1-35).

ఎంతో సంపూర్ణముగా దేవునితో అభిషేకించబడి చివరకు వారి యొక్క ప్రతిచర్య మరియు కదలిక, "యెహోవా ఈలాగు శెలవిచ్చుచున్నాడు", గాయున్న ఒక సంఘమును నాకివ్వండి, తిన్నగా అక్కడే షకీనా మహిమయున్నది, భూమిమీద నిలబడియున్న మెస్సీయాను (దేవుని అభిషిక్తుని) నేను మీకు చూపిస్తాను.

అక్కడే మోషే మండుచున్న పొదనొద్ద మరియు షకీనా మహిమనొద్ద నిలబడి యున్నాడు. కనీసము అతడు ఏమిచేయుచున్నాడో అతడు ఎరుగలేకపోయెను. ఆ స్వరము ఏమిచేయుమని చెప్పుచున్నదో దానికి అతడు కేవలము లోబడుచుండెను, "నీ రొమ్ములో నీ చేతిని యుంచుము. దానిని బయటకు తీయుము. ఆ కర్రను తీసుకొనము. దానిని ఒక సర్పముగా చేయుము. మరలా అది కర్రగా మారినది (నిర్గమ 4:2-7). ఎవరు ఏమి చెప్పినప్పటికీ లెక్కకాదు, అతడు దానిని చేయు చుండెను.

అతడన్నాడు, "ప్రభువా, నీ మహిమను నాకు చూపించు మరియు నేను ఐగుప్తు వెళ్ళుటకు సిద్ధముగాయున్నాను, నేను ధారాళముగా మాట్లాడలేను. నేను చక్కగా మాట్లాడ లేను, కాని నీ మహిమను నన్ను చూడనివ్వు". మరియు దానిని అతనికి ఆయన చూపించాడు. మరియు అతడు వెళ్ళి అవే కార్యములను అక్కడ చేసియున్నాడు. మరియు అతడు అభిషేకించబడిన మెస్సీయా అని వారికి చూపాడు. అతడు భూమిమీద దుమ్మును తీసుకొని దానిని గాలిలోనికి విసిరియున్నాడు, మరియు ఆ ధూళిలో నుండి ఈగలు, ఈగలు వచ్చి భూమిని నింపివేసెను. దేవుడు తప్ప, మరి ఎవరు సృజించగలరు? అతడు ఏటిలోని నీళ్ళను తీసుకొని దాని ఒడ్డుమీద పోసెను, మరియు ఐగుప్తులోని ప్రతి నీటిచుక్క రక్తముగా మారెను. దేవుడు తప్ప, ఎవరు దానిని చేయగలరు? అది ఏమైయున్నది? అతడు ఎంత సంపూర్ణముగా

దేవుని యొక్క వాక్యమునకు తన్నుతాను లోపరచుకొనియున్నా దనగా, చివరకు అతడు మెస్సీయాగా మారెను. జగుప్తీయులు దానిని ఈవిధముగా క్రిందికి త్రిప్పివేయాలని ప్రయత్నించారు. అవిశ్వాసులు దానిని ఈవిధముగా క్రిందికి త్రిప్పివేయాలని చూశారు. వేషదారులు (నటించే వారు) వారియొక్క ప్రణాళికను ప్రయత్నించారు. కాని దేవునియొక్క వాక్యము వారిని తిన్నగా వాగ్దానభూమిలోనికి తీసుకొని వెళ్ళియున్నది. అది సత్యము. వారు అభిషేకించబడిన వారు. ఆయన మెస్సీయాయై యున్నాడు. (5)

మోషే ఈ పని కొరకు అతడు లేపబడియున్నాడని అతడు చూసినపుడు, మరియు పిలిచిన ఆ గొప్పదేవుని అతడు ముఖాముఖిగా కలుసుకొనియున్నాడు. ఆయన అభిషేకించి. యున్నాడు. మరియు అతనిని గుర్తింపుచేసియున్నాడు, ఆయన అన్నాడు, "మోషే, ఇదే నీయొక్క పిలుపు. నేను నిన్ను పంపుచున్నాను. మరియు నేను నాయొక్క మహిమను నీకు చూపగోరుచున్నాను. ఇక్కడ నేను పొదలో మండుచూ యున్నాను. అక్కడికి వెళ్ళుముబీ నేను నీకు తోడుగా యుంటాను". అతనికి కనీసము ఒక కర్ర అవసరములేదు. అతడు వాక్యమును, ఋజువు చేయబడిన వాక్యమును కలిగియుండెను. అతడు అక్కడికి వెళ్ళాడు.

అది అతనిలోయున్న విశ్వాసమును అభిషేకించియున్నది. మరియు మనము చివరి దినములలో యున్నామని మనము చూసినపుడు, అది మనలను అభిషేకిస్తుంది, మరియు ఈ సూచనలన్నియూ, లేఖనములలో పలుకబడిన ప్రకారము, ఈ చివరిదినములలో సంభవించునని మనము కనుగొన్నప్పుడు, అది మనలను అభిషేకిస్తుంది, పరలోకమునుండి నేరుగా, రాజకీయశక్తుల వరకు, ప్రజలయొక్క స్వభావము, ప్రపంచములోని సంఘశాఖలు మరియు స్త్రీలమధ్యకు, ఈ చివరి దినములలో వారు ఎలా చేస్తారో మనుషులు ఏమిచేస్తారో సంఘములు ఏమిచేస్తారో, మరియు దేవుడు ఎలా చేస్తాడో అది మనకు చూపుచున్నది. మరియు అది అంతయూ తిన్నగా ఇక్కడ మనమీద యుంచబడుటను మనము చూస్తాము.

ఓ, అది మన విశ్వాసమును అభిషేకించుచున్నది. ఆ గొప్ప చక్రములలోనికి అది మనలను కదిలించుచున్నది. చూడండి? అది మనలను లోక కార్యముల

నుండి వేరుచేయు చున్నది. చూడండి? మనము ఎంత చిన్నవారమైనను లెక్కకాదు, మనము ఎంత అల్పసంఖ్యా కులమైనప్పటికి లెక్కకాదు, ప్రజలు మనలను చూసి ఎంత నవ్వినప్పటికి లెక్కకాదు, అది ఒక రవ్వంతయూ బేధమును చేయదు. అది అంతే. మనము దానిని చూస్తాము. మనలో అక్కడ ఏదో కొంతయున్నది. ఈ ఘడియను చూచుటకు మనము ముందుగానే నిర్ణయించ బడియున్నాము, దానిని చూడకుండా దానినుండి ఏదియు మనలను ఆపుచేయలేదు. ఆమెన్, నిశ్చయముగా, దేవుడు దానిని పలికియున్నాడు. అది ఇదివరకే జరిగియున్నది. మనము దానిని చూస్తాము, ఓ, ఎలా మనము దానినిబట్టి దేవునిని తలపోస్తామో, ఓ, ఈ కార్యములు ఇక్కడ సంభవించుట మనము చూస్తూయున్నప్పుడు, అప్పుడు అది మన విశ్వాసమును బయటకు తెస్తుంది. (6)

ఆ బయట నేను ఒక మంచి స్నేహితుని కలిగియున్నాను; అతడు ఏమి బోధించుచున్నాడనగా, అతని వర్తమానము, అతడు ఒక పెంతికొస్తు బోధకుడు, ప్రజలకు ఈలాగున బోధించుచున్నాడు, మనమంతా ఈ ఐక్య సంఘముల ఉద్యమములోనికి రావలసియున్నదని, చెప్పుచూ, సంఘమును ఏకముగా చేయుటకు ప్రయత్నము చేయుచున్నాడు. ఈ సంఘ శాఖలలో అనేకులు కనీసము కన్యక జననమునందు వారు విశ్వాసముంచుటలేదు, ఇంకా ఇలాటి భిన్నమైనవి ఎన్నోయున్నాయి, మరియు వారందరూ దానికి చెందియున్నారు. ఎలా ఇద్దరు సమ్మతించకుండా కూడి నడుస్తారు? అప్పుడు, నీవు దానికి “ఆమెన్”, అంటావు. దీనిని గూర్చి నేను ఆశ్చర్యపోవుచున్నాను. అలాటప్పుడు ఒక మనిషి తాను ఒక క్రైస్తవుడనై యున్నానని, పరిశుద్ధాత్మతో నింపబడియున్నానని, మరియు ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడను మాటను ఎలా అతడు కాదనగలదు? నీలోయున్న పరిశుద్ధాత్మ, ఆ ప్రతిమాటకు, “ఆమెన్, ఆమెన్, ఆమెన్”, అని గురుతులు పెడుతుంది. వాక్యము దేనినైనా చెప్పినపుడు, “అది సత్యము” అని నీవంటావు. ఆమెన్. ఏలయనగా నీవు వాక్యముతో సమ్మతించి యున్నావు. నీవు దేవునితో సమ్మతించియున్నావు. నీవు మరియు దేవుడు ఒక్కటై యున్నారు, దేవుడు నీలో యున్నాడు. నీవు ఆయన యొక్క కుమారుడు లేక కుమార్తెవై యున్నావు, అది నిన్ను ఒక మెస్సీయాగా తయారుచేస్తుంది, అభిషేకించబడిన వాక్యము నీలో బయటకు జీవించుచున్నది.

ఇప్పుడు, చూడండి, దాతాను దానినుండి ఒక గొప్ప మతశాఖను బయటకు తీసుకొనిరావాలనే ఉద్దేశ్యమును కలిగియుండెను. మీకు తెలుసు, రూపాంతరపు కొండమీద అపొస్తులుడైన పేతురు అదే ఉద్ధేశ్యమును కలిగియుండెను. అతడన్నాడు, "మనము ఇక్కడ మూడు పర్ణశాలలను నిర్మిద్దాము, ఒకటి మోషేకు, ఒకటి ధర్మశాస్త్రానికి, మరియు మరొకటి ప్రవక్తలకు...." (మత్తయి 17:1-8),

మరియు పేతురు ఇంకనూ మాటలాడుచుండగా, ఒక స్వరము పైనుండి క్రిందికి వచ్చి ఇలా చెప్పినది, "ఈయన నా ప్రియకుమారుడు, ఆయన మాటవినుడి". అప్పుడే వారు తిరిగి వెనుకకు చూసినపుడు, వారు యేసును మాత్రమే చూశారు. ఆయన అక్కడ నిలబడియున్నాడు. చూశారా, ఆ యుగమునకు వాక్యము ఏమి చెప్పియున్నదో, మరియు దానితో (వాక్యముతో) వెళ్ళుటకు, దేవుడు దానిని అభిషేకించియున్నాడు. అంతవరకే.

ఇశ్రాయేలు ప్రజలు వాగ్దానభూమిలోనికి వెళ్ళుటకు వారు అగ్నిస్తంబమును వెంబ డించిరి (నిర్గమ 13:21-22). మార్గమంతటి గుండా వెళ్ళినవారు దానిని చేసియున్నారుబీ మిగిలినవారు నశించిపోయిరి. గమనించండి, లోకముతో కలగలుపైన వాక్యమును వారు కోరుకొనియున్నారు. అది వారి తప్పుకు కారణమైనది. మరియు గమనించండి, అది వారికి ఏమిచేసియున్నది? వారు దానిని తప్పిపోయారు, కారణము వారు అభిషేకించబడిన వాక్యమును అంగీకరించలేదు, చూడండి, నకిలీదానిని నీవు కలిగియుండవలసియున్నావు. మొదటిగా నీవు నిజమైన దానిని కలిగియుండ వలసియున్నది, మరియు అప్పుడు దానినుండి నకిలీది తయారుచేయ బడుతుంది. మరియు వారు దానిని అక్కడ కలిగియున్నారు, మరియు దేవుడు దానితో లేదని అక్కడ చూపియున్నారు (సంఖ్యా 16వ అధ్యాయము). (5)

ఇప్పుడు గమనించండి, పాతనిబంధనలో వారికి ఆయన ఎలాగు చేసియున్నాడో, మనకును అదే రూపములో ఆయన ప్రత్యక్షమైయున్నాడు, మరియు అదేవిధముగా ఆయన క్రొత్తనిబంధనలో చేసియున్నాడు, మరియు అదే వాక్యము ద్వారా ఆయన చూపియున్నాడు. మరియు క్రీస్తే పరిశుద్ధాత్మయై యున్నాడని నేను మీకు ప్రకటించుచున్నాను. క్రీస్తు పరిశుద్ధాత్మయై యున్నాడని నేను మీకు

ప్రకటించుచున్నాను. "క్రీస్తు", అను మాటకు భావము అభిషేకించ బడినవాడు, (యోహాను 1:41), అభిషేకించబడిన ఒక వ్యక్తి, అదే క్రీస్తుయైయున్నాడు, అభిషేకించబడినవాడు, అది సత్యమైయున్నది మీలో ఎంతమందికి తెలుసు? అదే దానికి అనువాదము. అక్కడ ఒక మనిషి అభిషేకించబడియున్నాడు. దేనితో అభిషేకించబడ్డాడు? అ॥కా. 2వ అధ్యాయములో బైబిలు చెప్పియున్నది, నజరేతువాడైన యేసు, దేవునిచేత నిర్ధారించబడి, పరిశుద్ధాత్మతో అభిషేకించబడి యున్నాడు. ఆయన మేలు చేయుచూ, గొప్ప కార్యములు చేయుచూ సంచరించెను, దేవుడు ఆ మనిషిలో యుండియున్నాడని, ప్రత్యక్ష పర్చి, ఋజువుచేసెను. (అ: 2:36, 10-38) అగ్ని స్థంభమే అభిషేకమైయున్నది. ఇప్పుడు, ఆ అగ్నిస్తంభమే దేవునియొద్ద నుండి బయలు వెళ్ళిన లోగోస్, అనగా దేవుని వాక్యము, అది నిజానికి దేవుని సంపూర్ణత యొక్క గుణలక్షణమై యున్నది. దేవుడు కనబడు రూపములోనికి మారియున్నాడు. అది బయలు వెళ్ళిన గొప్ప ఆత్మ యొక్క అభిషేకమైయున్నది, అది తన్నుతాను తగ్గించుకొని క్రిందికి వచ్చుచున్నది, దేవుడు, తండ్రి, క్రిందికి వచ్చుచున్నాడు, ఇశ్రాయేలుకు పైగా వెళ్ళిన లోగోస్ (అగ్నిస్తంభము), ఆయన పరిశుద్ధుడైయున్నాడు, పాపమును ఆయన సహించలేదు. అక్కడ ఏదెనులో తిన్నగా రక్తపరిహారము యుండవలసియుండెను. తరువాత ఆ లోగోస్, శరీరధారియై మన మధ్య నివశించెను, మరియు ఈ లోగోస్ ఒక మానవదేహములో నివశించినది, అదియే బలి అర్పణయైయున్నది (1తిమోతి 3:16).

మనిషి దేవుని యొక్క పోలికలో చేయబడినపుడు... (ఆది 1:26-27), మరియు అప్పుడు దేవుడు మనిషిని నిమోచించుటకు మనిషియొక్క పోలికలో క్రిందికి దిగివచ్చెను; అది దేవునిని మరియు మనిషిని ఏకముగా చేసినది. ఆకాశములు మరియు భూమి ఒకదాని నొకటి కౌగిలించుకొని ముద్దుపెట్టుకొనియున్నవి; ప్రితృత్వము మరియు కుమారత్వముగా, వాక్యము శరీరధారియై మనమధ్య నివశించినపుడు, దేవుడు మరియు మానవుడు ఒకరి నొకరు కౌగిలించుకొని యున్నాడు (యోహాను 1:1-2, 14).

యేసు అన్నాడు, "నేను దేవుని నుండి వచ్చాను, మరియు నేను దేవుని యొద్దకు వెళతాను". (యోహాను 8:4). అది సత్యమేనా? ఆయన యొక్క మరణము,

సమాధి, పునరుత్థానము మరియు ఆరోహణము తరువాత, ఆ శరీరము దేవునియొక్క కుడిపార్శ్వమున కూర్చొనియున్నది... ఇప్పుడు, నా భావము దేవుడు కుడిహస్తమును కలిగియున్నాడనికాదు. దేవుడు ఆత్మయై యున్నాడు (యోహాను 4:24). కాని, "కుడి పార్శ్వము", అనగా భావము దేవునియొక్క శక్తి మరియు అధికారమైయున్నది". ఆ నామములో పరలోములోని సమస్తము పేరు పెట్టబడి, దానికి (ఆ నామమునకు లోబడుచున్నవి, మరియు భూమిమీద ప్రతిదీ నామము పేరిట పిలువబడి మరియు దానికి లోబడుచున్నది. అన్ని నామములకన్నా పైనున్న నామము. యేసుక్రీస్తు (ఫిలిప్పీ 2:5-11), ఇప్పుడు ఈ లోగోస్ ఆయనలో యున్నది, అది దేవునియొక్క ఆత్మయై యున్నది. రక్తము యొక్క శుద్ధిచేయు కృపద్వారా అది అభిషేకమై యున్నవి. ఎందరో కుమారులను కని యున్నది, అదే లోగోస్తో అభిషేకించ బడియున్నది.

మరియు అగ్నిస్తంభము ఆయన కాదు; అది దేవునియొక్క కుమారుని మీదయున్న ఆత్మరూపమైయున్నది, సరిగ్గా ఖచ్చితముగా ఆయన అది ఎలా యుంటుందని చెప్పి యున్నాడో, ఆ పరిచర్యను తిరిగి తెచ్చుటకు, శరీరము మరియు మిగిలిన దేహమంతయూ ఏకముగా ఐక్యమగుటకు, మరియు మనుష్యకుమారులను అభిషేకించుటకు వచ్చియున్నది. (8)

ఓ, మరియు గుర్తుంచుకోండి. అది ఆయనేమై యున్నాడు; యోహాను సువార్తలో అది చెప్పినది ఆయనేయైయున్నాడు (యోహాను 14:12). "నా యందు విశ్వాసముంచు వాడు, నేను చేయు క్రియలు అతడును చేయును". అది నిజమేనా? అది అలాగుండునని " చెప్పినది ఆయనేమై యున్నాడు. మార్కు 11:24లో అది యేసు చెప్పియున్నాడు, "నీవు ఈ మాట్లాడినట్లైతే, (ఈ కొండ కొరకు ప్రార్ధన చేయుటకాదు) కదిలి వెళ్ళుము అని ఈ కొండతో నీవు మాట్లాడినట్లైతే, మరియు నీ హృదయములో సందేహించక, నీవు "చెప్పినది జరుగునని నమ్మియున్నట్లైతే, నీవు చెప్పినది జరుగుతుంది". ఇప్పుడు, నీవు ఏదో ఊహాతీతముగా (సందేహముగా) చెప్పినట్లైతే, అది సంభవించదు; అయితే నీలో ఏదో యున్నది. నీవు ఆ పనికొరకు అభిషేకించబడియున్నావు, మరియు నీవు దానిని చేయుట దేవునియొక్క చిత్తమైయున్నది, మరియు అప్పుడు నీవు చెప్పినప్పుడు, అది తప్పక జరుగవలసి

యున్నది. అది చెప్పియున్నది ఆయనేమై యున్నాడు: “నా యందు మీరు, మీయందు నా మాటలు నిలిచియున్నట్లైతే, మీకు ఇష్టమైనది అడుగుడి, మరియు అది మీకు అనుగ్రహించబడును” (యోహాను 15:7). ఓ, మై, ఓ, మై, నా భావమేమిటో మీరు చూశారా?

ఫిన్లాండ్ దేశములో చనిపోయిన బాలుని లేపుటను గూర్చి ప్రవక్త సాక్ష్యమిచ్చి యున్నాడు:

నా హృదయములో యున్న విశ్వాసము అభిషేకించబడి యున్నది. ఓ, నేను దానిని వివరించగలిగినట్లైతే, ఆ విషయము చెప్పిన దేవునియందలి నా విశ్వాసము, మరియు నాకు ఆయన చెప్పినపుడు అది ఎన్నడూ తప్పిపోలేదు, ఇప్పుడు పరిస్థితి అదుపులో యున్నది. ఇక్కడ ఖచ్చితముగా రెండు సంవత్సరముల క్రితము నేను నీకు చూపించినది ఏమిటో అది ఇక్కడయున్నది, మరియు ఖచ్చితముగా క్రమములో అది ఇక్కడ పడియున్నది. నీవు చేయవలసిన ఒకేకార్యము మాటను మాట్లాడుటయే”. మరియు ఆ చిన్నబాలుడు మృతులలోనుండి లేచెను. (6)

మీ యొక్క విశ్వాసము నిర్మించబడుటకు నేను సరిగ్గా ఆ అంశమును మాట్లాడ గోరుచున్నాను. నీవు తప్పక కలిగియుండాలి. ఇక్కడ సేవకులు యున్నట్లైతే, మీరు ప్రజలతో మాట్లాడుచున్నప్పుడు మీరు ఒక రక్షణ బోధయొక్క వాతావరణమును కలిగి యున్నామని గుర్తుంచుకోండి, అప్పుడు మీరు ఆ పిలుపును ఆ విధముగా చేయవచ్చు. మరియు తరువాత మీరు స్వస్థతా వాతావరణమును కలిగియుండ గోరియున్నట్లైతే, నీకైనీవుగా దేవుని యొక్క వాక్యమునుండి ఆ వాతావరణమును పొంది, అప్పుడు ప్రజలకు దానిని విడుదల చేయుము, అది పూర్తి గుంపును ఒక నిర్ణీతమైన కార్యము కొరకు వారిని అభిషేకములో యుంచునుబీ లేనియెడల, ఒక నిర్ణీతమైన కార్యము కొరకు ఎదురుచూస్తున్నప్పుడు, చూడండి, మనము ఒకదాని కొరకు ఎదురుచూస్తున్నాము. (9)

నేను మార్టిన్ లూథర్ యొక్క చరిత్రను చదువుచుంటిని. మార్టిన్ లూథర్ కాథలిక్ సంఘమును వ్యతిరేకించి దానితో వెళ్ళుట అది ఎంతో పెద్ద మర్మము కాదు అని చరిత్ర చెప్పియున్నది, అయితే ఆ వెర్రితనము అంతటికిపైగా అతడు తన తలను

పైకెత్తి అతని ఉజ్జీవమును వెంబడించుట ఒక మర్మమైయున్నది, తె॥తా॥ దారుడు. అది సత్యము, నీయొక్క పిలుపును శుద్ధముగా మరియు తేటగా నిన్ను నీవు పైకెత్తికొని యుండుము, దేవుని వాక్యముతో నిలిచియుండుము, దేనికొరకూ కదలవద్దు, కేవలము నిలిచియుందుము. నీ పిలుపులో నిలిచియుండుము. (1కొరింథీ 7:20–24). దేవుడు నీకు ఒక వ్యవసాయ దారుడుగా పనిని ఇచ్చినట్లైతే, చక్కగా వ్యవసాయము చేయుము. దాని కొరకు దేవుడు నిన్ను దీవిస్తాడు, మరియు నీయొక్క దశమ భాగములను చెల్లించుము, మరి అది ఏదైయున్నప్పటికీ. ఆ సేవముందుకు వెళ్ళుటకు అవి నీ యొక్క కానుకలు. దేవుడు నిన్ను ఒక మెకానిక్గా చేసియున్నట్లైతే, నిన్ను ఆయన ఆ పనిలో దీవించియున్నట్లైతే, దానితో నిలిచి యుండుము, దానికొరకు ఆయనను స్తుతించుము. కేవలము దేవుడు నిన్ను ఎక్కడకు పిలిచియున్నాడో అక్కడ నీవు నిలిచియుండుము.

చూడండి, అక్కడ మరొక విషయమును మనము ఎరుగవలసియున్నది, దేవుడు నిన్ను ఎంతగా దీవించినప్పటికి లెక్కకాదు, దేవునిచేత అభిషేకించబడిన వ్యక్తిని గద్దించుటకు, లేక వారికి వ్యతిరేకముగా ఏదైనా చెప్పుటకు నీకు ఏ హక్కులేదు. సత్యము, దేవుడే దానిపట్ల శ్రద్ధవహించు వాడైయున్నాడు, వారికి ఏదైనా గద్దింపు అవసరమైనట్లైతే, ఆయన పిల్లలకు, నీవు వారిని ఒంటరిగా విడువుము. నీవు తప్పక దానిని చేయరాదు. (1దిన 16:22; కీర్తన 105:15). (10)

గమనించండి, అయితే ఆయన వచ్చిన మార్గము వారికి ఇష్టములేదు, అది ఈ దినమున అలాగేయున్నది. అప్పుడు సంఘములు వారియొక్క ప్రణాళికలు అభిషేకించబడ వలెనని కోరుచున్నారు. పరిసయ్యులు వారియొక్క ప్రణాళిక అభిషేకించ బడవలెనని కోరుకొనిరి, సద్దూకయ్యులు వారియొక్క ప్రణాళిక అభిషేకించ బడవలెనని కోరు కొనిరి, అలాగుననే హేరోదీయులు కూడా. ఈ రోజు అదే మార్గములో అదియున్నది. దేవుడు ఒక అభిషేకమును పంపి, ఏకత్వపు వారిని అభిషేకించినట్లైతే, దానిని గూర్చి వారు దిత్వపు వారికి, త్రిత్వపు వారికి చెప్పలేరు, అది ఏమైయున్నప్పటికీ? అసెంబ్లీల వారు దానినిగూర్చి ఏకత్వపు వారికి చెప్పలేరు? “మనము రైటైయున్నామని నేను చెప్పాను”, మెథడిస్టువారు బాప్టిస్టువారికి చెపుతారు, ఓ కుర్రవాడా, మనము

ఆమెను కలిగియున్నాము. మీయొక్క ప్రణాళిక అభిషేకించ బడవలెనని మీరు కోరుచున్నారు.

కాని దేవుడు ఆయన వాక్యమును మాత్రమే అభిషేకిస్తానని వాగ్దానము చేసి యున్నాడు. ఆమెన్, అది మమ్ములను ఎండలో మాడ్చివేసినట్లుంది, కాని అది సత్యము. దేవుడు ఎన్నడూ మారడు. ఆయన తన వాక్యమును అభిషేకించును. అవునండి. ఆ యుగమునకు అభిషేకించబడిన వాగ్దానము చేయబడిన వాక్యమునే ఆయన అభిషేకిస్తానని వాగ్దానము చేసియున్నాడు. ఆ యుగమునకు వాగ్దానము చేయబడిన వాక్యము. అయితే మీకు నన్ను చెప్పనివ్వండి. ఈ దినమున మనకు అవసరమైనది ఏమనగా, ఈ దినమునకు అభిషేకించడిన వాక్యమే, అదే పరిశుద్ధాత్మయొక్క శక్తిని ముందుకు తెస్తుంది. (11)

క్రిందటి యుగములన్నిటిగుండా హతసాక్షులు భీకరముగా శ్రమపడి యున్నారు. అయితేవారు ఏమైయున్నారు? వారు దేవుని ఆత్మయొక్క శక్తి యొక్క ప్రేరేపణ క్రింద యున్నారు. మరియు దీనిని మర్చిపోవద్దు, సంఘమా, మరియు టేపులను వినుచున్న సోదరులైన మీరు, మీరు దానిని పరీక్షించాలని నేను కోరుచున్నాను: ఒక మనిషి, వారికి విడుదల చేయబడియున్న దేవుని శక్తికి బయట ఏదైనను వారు ఎలా చేయగలరు?..

దేవుడు ప్రజల మధ్యకు ఒక నిర్ణీతమైన మోతాదులో తన ఆత్మను పంపియున్నట్లైతే, అప్పుడు వారు దాని ద్వారా మాత్రమే ఆ నిర్ణీతమైనదానితో పనిచేయగలరు, అదే వారి మధ్య పనిచేయుచున్న ఆత్మయైయున్నది. ఇప్పుడు, చరిత్రద్వారా మరియు ముద్రలు తెరువ బడుటద్వారా, విడుదల చేయబడిన దేవుని శక్తులను ఋజువు చేయగలము... మరియు అభిషేకమునకు ఖచ్చితముగా జవాబిచ్చిన సంఘమును గమనించండి, మరియు వారు వేరేదానిని చేయలేక పోయారు (ప్రకటన 4:6-11).

ఇప్పుడు, మొదటిది, గర్జించిన సింహమైయున్నది. అదే శుద్ధమైన కల్తీలేని వాక్యమై యున్నది. రెండవది తుయతైర యుగము, ఒక ఎద్దు. అది భారమును మోయు ఒక జంతువు, మరియు అది ఒక బలి అర్పణ జంతువైయున్నది. అది

ఖచ్చితముగా అది రోములో యున్న దీనమైన సంఘముకాదా, వెయ్యి సంవత్సరముల చీకటి యుగములగుండా స్థిరపడియున్నది? ఆ రోమన్ కాథలిక్ సంఘమును ఎవరు ఒప్పుకొనరో వారిని వెంటనే మరణమునకు అప్పగించిరిబీ మరియు వారు (ఆ చిన్న మంద, తె॥త॥ దారుడు) శ్రమ పడవలసివచ్చియున్నది, వారు ఒక చోటనుండి మరొకచోటకు పరుగెత్తారు.

మరియు వారు ఒకరిమధ్య ఒకరు శ్రమపడవలసివచ్చినది. అక్కడే నీవు యున్నావు (ప్రకటన 6:1-8), చూడండి, అది ముందుకు వెళ్ళినపుడు, బలి అర్పణ వచ్చియున్నది, వారు ఆలాగున వెళ్ళవలసియుండిరి. ఆయనన్నాడు, "నూనెను మరియు ద్రాక్షరసమును పాడుచేయవద్దు",వారు ఏమిచేశారు? ఇష్టపూర్వకముగా పైకి నడిచివెళ్ళి పోయారు. వారు దానిని లెక్కచేయలేదు, కారణమేమనగా, ఆ దినము సంఘముయొక్క ఆత్మ ఏమిటనగా బలిఅర్పణ, శ్రమ ననుభవించుట. మరియు వారు బుద్ధి పూర్వకముగా ఇష్ట పూర్వకముగా పైకి నడిచివెళ్ళారు, ఆ యుగము యొక్క దేవునియొక్క ఆత్మతో వారు అభిషేకించబడినారు, మరియు బలిఅర్పణ చేయు నాయకులవలెవారు చనిపోయారు, వేలకొలది సార్లుగా వేలకొలది మంది, ధృవీకరించబడినట్లుగా వారు ఆరు కోట్ల ఎనభై లక్షల మంది ఎద్దు, బలి అర్పణ (12)

"ఇప్పుడు, అది ఏమిటి? క్రీస్తు తన శరీరములోనికి వచ్చుచున్నాడు. క్రీస్తు వాక్యమై యున్నాడు. క్రీస్తు యొక్క అభిషేకము మన అందరికి తెలుసు, అది వాక్యము పైకి వచ్చి మరియు వాక్యమును జీవింపచేస్తుంది. అది నిజమేనా? అదే అభిషేకమై యున్నది. క్రీస్తే జీవింపచేస్తుంది. ఎ వాక్యము మీదికి వచ్చు అభిషేకమై యున్నాడు. అది వాక్యమును బ్రతికించి ఇప్పుడు, వాక్యము నీయొక్క హృదయములో యున్నది. నీవు వైవిక స్వస్థతను నమ్ముతావు, అది ఏమైయున్నప్పటికి....

"మరియు క్రీస్తు, అభిషేకము, ఆయన యొక్క శరీరములోనికి వచ్చి, సరిగ్గా భార్య భర్తలు ఒక్కటిగా యున్నట్లు చేస్తుంది. ఇప్పుడు, క్రీస్తు మరియు సంఘము ఒక్కటిగా మారువరకు, సంఘము తప్పక (క్రీస్తు) వంటి పరిచర్యను పొందవలసి యున్నది. బైబిలులో యున్న ప్రతి దీవెన కొరకు ఆయన నిన్ను అభిషేకిస్తాడు.

అవన్నియూ నీవే. ఈ యుగములో ఎ వాగ్దానము చేయబడినవన్నియూ నీవే. (1 కొరింధీ 3:23). కాని మనము ఒకవేళ ఏదైన బయట విడిచిపెడితే... అభిషేకము దానిని తాకినట్లైతే, అది దానిని అభిషేకిస్తుంది. (13)

## Reference:


[1] Why Are People So Tossed About". (56-0101), pg. 34..
[2] The Law Having A Shadow" (56-0621), par. E-53
[3] "Possessing The Enemy's Gates" (59-1108), par. 79.
[4] The Indictment" (63-0707M), par. 181-183.
[5]Why do you say this is (64- 1227), par 83-35, 121-127, 138, 147-149.
[6] "Why Cry? Speaki". (63-0741M), par, 90,98-100, 287-289.
[7] "Perfect Faith, (63-0825E), par. 154-155.
[8] "Questions & Answers (64-0823E), COD pg. 1019-1021..
[9] *Perseverance (62-0218). par, 12. [10] "Influence" (64-0315), par 97-100.
[10] "The World is Again Falling Apart", (63-1127), par, 134-136.
[11] *The Fifthi Seal" (63-0322), pg. 351-353.
[12] *A Paralloax (64-0418B), par 21


Spiritual Building Stone No. 116 (upated 2012) from the | Revealed Word of this hour, compiled by Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany.

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it (Bro. Bra ham in "Conduct-Order-Doctrine", pg.724).


Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) Mylavaram.
Krishna Dist, AP, Pin-521 230. Cell: 96033 51718.



(First Print: Fatiruary 2013, 1000 copies)